
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 269 | శనివారం 19 జూలై 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# నేర చరిత్ర ఉన్న నేతలను చెత్త మాదిరి ఊడ్చేయాలి

**స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఏపీకి 5 అవార్డులు.. ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేయాలి**

**కపిల తీర్థంలో కపిలేశ్వర స్వామిని దర్శించుకున్న సీఎం**

**స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి** నేర చరిత్ర కలిగిన నేతలు రాజకీయాల్లోకి వచ్చారు. ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు.. నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలి. గత పాలకులు ప్రజల భూములను లాక్కొనేందుకు యత్నించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ఎవరికైనా స్వేచ్ఛ ఉండేనా..?" అని చంద్రబాబు ప్రశ్నించారు. తిరుపతిలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. యువతే దేశానికి సంపద, అందులోనూ తెలుగువాళ్లే ప్రపంచవ్యాప్తంగా మేధో సంపన్నులుగా ఉన్నారు. ప్రపంచాన్ని జయించే శక్తి తెలుగు యువతలో ఉంది. స్ఫూర్తిదాయకంగా ఉండాలి. కపిల తీర్థంలో కపిలేశ్వర స్వామిని దర్శించుకుని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నా. తూకివాకంలో సమీకృత వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రాన్ని పరిశీలించాను. రాష్ట్రం అంతా పరిశుభ్రంగా ఉండాలనే స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని మూడో శనివారం నిర్వహిస్తున్నాం. విద్యార్థులు తమ పాఠశాలలను, పరిసరాలను శుభ్రంగా ఉంచాలి. దేవాలయాన్ని శుభ్రంగా - మిగతా2లో





# టీటీడీలో అన్యమతస్తులను సస్పెండ్ చేయడం సరికాదు

**వారిని వెంటనే మరోచోట విధుల్లో చేర్చుకోవాలి**

**సీఎం చంద్రబాబుకు లేఖ రాసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ**



**(అంకుశం, అమరావతి, జులై 19):**

తిరుమల తిరుపతి దేవస్థానంలో పని చేస్తున్న అన్యమతస్తుల ఉద్యోగులను సస్పెండ్ చేయడం సరికాదని, ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో దృషి సారించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శనివారం సీఎం చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. టీటీడీలో అన్య మతస్థులు శ్రీవారి కైంకర్యాల్లోనూ, ధూప దీప నైవేద్యాలు సమర్పించడంలో, శ్రీవారి ప్రసాదాల తయారీ తదితర ముఖ్య విభాగాల్లో పని చేయడం లేదు కదా. పరిపాలన విభాగాలు, సాంకేతిక విభాగాలు, విద్యాలయాలు, ఆసుపత్రిలో తదితర చోట్ల పని చేసే ఇతర మతస్తులను ఉద్యోగాల నుంచి తొలగించడం సరికాదన్నారు. ఇప్పటి వరకు సస్పెండ్ అయిన వారిలో ఒక టీచర్, మరొకరు ఇంజనీరింగ్ విభాగం, మిగిలిన ముగ్గురు వైద్య విభాగంలో ఉద్యోగులు. వీరిని వెంటనే ఇతర భాగాల్లో నియమించాలని డిమాండ్ చేశారు.

# రోజాపై గాలి భానుప్రకాష్ వ్యాఖ్యలు అత్యంత హేయం

- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- టీడీపీలో దారుణంగా మారిన దుష్ట సంస్కృతికి ఆ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి'
- తమను విమర్శించే మహిళల గొంతు నొక్కడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీలో ఒక తంతుగా మారిన అత్యంత హేయమైన సంస్కృతికి ఇది ఒక నిదర్శనం
- వ్యక్తిత్వ హననం ద్వారానే చంద్రబాబు తన రాజకీయ జీవితం కొనసాగిస్తున్నారు..




**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తాడేపల్లి**

మాజీ మంత్రి ఆర్కే రోజాపై టీడీపీ ఎమ్మెల్యే భాను ప్రకాష్ వ్యాఖ్యల పట్ల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. ఎమ్మెల్యే భానుప్రకాష్‌ని అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రోజాకు సంఘీభావం తెలుపుతూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. మాజీ మంత్రి ఆర్కే రోజా సెల్వమణిపై టీడీపీ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయం. టీడీపీలో దారుణంగా మారిన దుష్ట సంస్కృతికి ఆ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి" అంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతూ గట్టిగా మాట్లాడుతున్నందుకు, వాటిని ప్రశ్నిస్తున్నందుకూ ఓర్చుకోలేక, నా సోదరి రెండుసార్లు ఎమ్మెల్యేగానూ, మంత్రిగానూ పని చేసిన ఆర్కే రోజాను అత్యంత - మిగతా2లో

# రానున్న 2 రోజులు పిడుగులతో కూడిన భారీ వర్షాలు

**ఏపీకి విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరిక!**


# జూలై 20 నుండి ఆగస్టు 19వ తేదీ వరకు శ్రీవారి పుష్కరిణి మరమ్మతులు



**అంకుశం న్యూస్ తిరుమల జులై 19**

తిరుమల శ్రీవారి ఆలయం పక్కన గల పవిత్రమైన స్వామి పుష్కరిణి మరమ్మతు పనులు జూలై 20 నుండి ఆగస్టు 19వ తేదీ వరకు నిర్వహించనున్నారు. శ్రీవారి సాకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రతి ఏడాది పుష్కరిణి మరమ్మతులు నిర్వహిస్తారు.ఈ ఏడాది సెప్టెంబరు 24 నుండి శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో టీటీడీ వాటర్ వర్క్స్ విభాగం ఆధ్వర్యంలో నెల రోజుల ముందుగానే ఈ పనులు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకొంటున్నారు. కావున ఈ నెల రోజుల పాటు పుష్కరిణి హారతి ఉండదు. అదేవిధంగా ఈ నెల రోజుల పాటు భక్తులను పుష్కరిణిలోకి అనుమతించరు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సహకరించాల్సిందిగా భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది .

# ఏపీ మద్యం కుంభకోణం.. ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన సిట్




**300 పేజీలతో ప్రిలిమినరీ ఛార్జ్‌షీట్‌ను సిట్ అధికారులు కోర్టుకు సమర్పించారు.**

**వందకు పైగా ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలు, ఎలక్ట్రానిక్ పరికరాలు జత**

**మొత్తం రూ.62 కోట్లు సీజ్.. 268 మంది సాక్షులను విచారించినట్లు ఛార్జ్‌షీట్‌లో వెల్లడి**

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విజయవాడ**

వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. 300 పేజీలతో ప్రిలిమినరీ ఛార్జ్‌షీట్‌ను సిట్ అధికారులు కోర్టుకు సమర్పించారు. దీనితో పాటు వందకు పైగా ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలు, ఎలక్ట్రానిక్ పరికరాలను జతచేశారు. మొత్తం రూ.62 కోట్లు సీజ్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. 268 మంది సాక్షులను విచారించినట్లు ఛార్జ్‌షీట్‌లో వెల్లడించారు. 11 మంది వాంగ్మూలాలు, - మిగతా2లో

# నేర చరిత్ర ఉన్న నేతలను చెత్త మాదిరి ఊడ్చేయాలి






-మొదటిపేజీ తరువాయి

ఉంచుకున్నట్టే ఇల్లూ, పరిసరాలు స్వచ్ఛంగా ఉంచాలి. చెట్లు నాటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తయారు చేసుకోవాలి. ఎక్కడ చెత్త కనిపించినా దాన్ని తీసుకువెళ్లి చెత్తబుట్టలో వేయగలిగితే పరిసరాలు శుభ్రంగా ఉంటాయి. జపాన్‌లో ఎక్కడా రోడ్లపై చెత్తవేయరు. మనం కూడా వారిని ఈ విషయంలో అనుసరించాలి. స్వచ్ఛసర్వేక్షన్ లో 5 అవార్డులు సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచాం. తిరుపతి, గుంటూరు, రాజమండ్రి, విశాఖకు, విజయవాడ నగరాలకు అవార్డులు వచ్చాయి. స్వచ్ఛమైన పరిసరాల కోసం పాటు పడే పారిశుధ్య కార్మికులే నిజమైన సమాజ సేవకులు. ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేయాలి. వాతావరణం కలుషితమై మనకు క్యాన్సర్లు రావటానికి కారణం ఈ ప్లాస్టిక్ మాత్రమే. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ త్వరగా భూమిలో కలవకుండా కలుషితం అవుతుంది. మొక్కలు, ఆహారం అంతా విషంగా తయారవుతోంది. ప్లాస్టిక్ ను కాలిస్తే విషవాయువులు వెలువడి శ్వాస సంబంధమైన వ్యాధులు వస్తున్నాయి. ప్లాస్టిక్ వద్దు అనే నినాదాన్ని రాష్ట్రమంతా చేయాలి. 120 మైక్రాన్ కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్, కప్పులు, ప్లేట్లు అన్నిటినీ నిషేధిద్దాం. ఆగస్టు 15కు రాష్ట్ర సచివాలయంలో అసలు ప్లాస్టిక్ లేకుండా చేస్తాం.



అక్టోబరు 2 తేదీనాటికి 17 కార్పోరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధిస్తాం. అలాగే రాష్ట్రవ్యాప్తంగా దీన్ని దశలవారీగా విస్తరించి ప్లాస్టిక్ వినియోగాన్ని క్రమంగా తగ్గించే ప్రయత్నం చేద్దాం. ప్రభుత్వంతో పాటు ప్రజలు ఈ మహాయజ్ఞంలో భాగంకావాలి. తిరుపతి లాంటి అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రం పరిశుభ్రంగా ఉంచాలి. స్వర్ణాంధ్ర సాధ్యం కావాలంటే స్వచ్ఛాంధ్రను సాధించాలి. సర్క్యులర్ ఎకానమీ దిశగా మనం ప్రయత్నాలు ప్రారంభించాలి. ఇంటి నుంచే ఈ ప్రక్రియను చేపట్టేలా ప్రజలు ముందుకు రావాలి. తడిచెత్త నుంచి కంపోస్టు తయారు చేసుకుని ఇంటిలోనూ వాడుకునేందుకు అవకాశం ఉంది. తూకివాకంలో 300 ఎకరాల్లో సర్క్యులర్ ఎకానమీ కోసం ఓ పారిశ్రామిక పార్కు తయారు చేశాం. వినియోగించిన నీటిని సాగునీటి కోసం పంపిణీ చేస్తున్నాం. సింగపూర్ లాంటి దేశాల్లో నీటి పునర్వినియోగం జరుగుతోంది. వివిధ తడి వ్యర్థాల ద్వారా బయో గ్యాస్, కంపోస్టు, పొడిచెత్తతో ప్లాస్టిక్ గ్రాన్యుల్స్ తయారు చేసేందుకు అవకాశం ఉంది. తిరుపతి భారత దేశానికే ఆదర్శం కావాలి. పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో రీసైకిల్డ్ ప్లాస్టిక్ తో తయారు చేస్తున్నారు. బాధ్యత కలిగిన పౌరులుగా రహదారులపై చెత్తవేయొద్దని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. రోడ్లూ మన సొంతమేనని అంతా భావించాలి. అప్పుడే అవిశుభ్రంగా ఉంటాయి. 123 మున్సిపాలిటీల నుంచి 9 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయి. తడి చెత్త 5500 టన్నులు, పొడి చెత్త 3500 మెట్రిక్ టన్నులు వస్తోంది. గత ప్రభుత్వం 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రోడ్లపై వదిలేసి వెళ్లింది. అక్టోబరు 2 తేదీనాటికి గత ప్రభుత్వం వదిలేసిన చెత్తను కూడా తొలగిస్తాం. ఇటీవల వచ్చిన 20 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను కూడా డిసెంబరు నాటికి తొలగించి రోడ్లపై చెత్త లేకుండా చూస్తాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# దేశంలోనే ఉన్నతంగా ఉండేలా కేడీసీసీ బ్యాంకును తీర్చిదిద్దాలి





- ఎంపీ కేశినేని శివనాథ్
- గుణదల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన పాలకవర్గప్రమాణస్వీకారోత్సవంలో
- ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**అంకుశం న్యూస్ విజయవాడ జూలై 19 :**కృష్ణాజిల్లా కో – ఆపరేటివ్ బ్యాంక్(కేడీసీసీ)ను దేశంలోనే ఉన్నతంగా ఉండేలా తీర్చిదిద్దాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.

శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్‌లోని గుణదల పాత పంచాయితీ ఆఫీసులో ది గుణదల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలక వర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్, జోనల్ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు, జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్, జనసేన పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్ చార్జ్ అమిశెట్టి వాసు పాల్గొన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సమక్షంలో చైర్మన్ గా యలమంచిలి రాజేంద్రప్రసాద్ (పండు, ) డైరెక్టర్లు గా రాజులపాటి సూర్యనారాయణ, గుత్తి కొండ కృష్ణమోహన్ ప్రమాణం స్వీకారం చేసి..పదవీ బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడతూ ఆంధ్ర ప్రదేశ్‌లో కేడీసీసీ బ్యాంకు ముందుండే విధంగా కృషి చేయాలన్నారు. సహకార సంఘాల నిర్వహణలో గుజరాత్ రాష్ట్రం ముందంజలో ఉందని, ఆ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని ఆంధ్రప్రదేశ్ కూడా ముందంజలో ఉండేలా చూడాలని అన్నారు. విజయవాడ నగరంలో ఉన్న ఏకైక సోసైటీ కేడీసీసీ బ్యాంకుఅని, ఆ బ్యాంకునకు అనుబంధంగా ఉన్న సంస్థ ది గుణదల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అని చెప్పారు. రూ.11 వేల కోట్ల టర్నోవర్‌తో అత్యధిక లాభాలు గడిస్తున్న బ్యాంక్ కేడీసీసీ బ్యాంక్ అని, ఈ కేడీసీసీ బ్యాంకులను మరింతగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే మంచి పేరు తెచ్చుకునేలా చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో 3వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు తాడి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, జోనల్ ఇంచార్జ్ ఎం.ఎస్.ఎన్. రాజు,, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న మార్క్ అభివృద్ధి గ్రామాల్లో స్పష్టంగా కనపడుతోంది





- కనీసం మీరు చెప్పుకోవడానికి రాప్తాడు నియోజకవర్గంలో ఏం చేశారు
- వైసీపీకి ఎమ్మెల్యే పరిటాల సునీత సూటి ప్రశ్న
- రూరల్ మండలంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 19:** గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏడాదిలోనే గ్రామాల్లో చంద్రన్న మార్క్ అభివృద్ధి స్పష్టంగా కనపడుతోందని అన్ని గ్రామాల్లో అభివృద్ధి జరుగుతా ఉందనిమేము అధికారంలోకి వచ్చాక తొలి ఏడాదిలో చేసిన అభివృద్ధి ఏ గ్రామంలో చూసినా కనిపిస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం చిన్నంపల్లి, బీ.సీ. కాలనీలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ పరిశీలకురాలు ఆదోని కృష్ణమ్మ గారితో కలసి ఆమె పాల్గొన్నారు. కాలనీకి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు, ఆదోని కృష్ణమ్మకు అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధికి గురించి వివరించారు. ఏ ఇంట్లో ఎంత మందికి సంక్షేమ పథకాలు వస్తున్నాయి.. అందకపోతే కారణాలేంటి వంటి అంశాలను తెలుసుకుంటూ వారు ముందుకు సాగారు. సంక్షేమ పథకాల అమలుపై అన్ని చోట్ల మంచి స్పందన కనిపించింది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని స్పష్టం చేశారు. స్థానికంగా కాలనీలో వాటర్ ట్యాంక్ వేస్టేజ్ మీరు రోడ్లమీదకుచేరి ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ఏడాది కాలంలో ఒక్క చిన్నంపల్లి గ్రామంలో 2.60లక్షలతో రెండు గోకులం షెడ్లు, 4.49లక్షలతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందజేసినట్టు చెప్పారు. 202మందికి కోటి 13లక్షలతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, 174మందికి 22లక్షలు తల్లికి వందనం అందజేసినట్టు చెప్పారు. సుమారు రెండు కోట్ల రూపాయలు రుణాలు, సబ్సిడీతో వేరుసెనగ, ఉచితంగా కందులు అందజేశామన్నారు. అనంతపురం రూరల్ మండలంలో 14కోట్లతో రోడ్ల నిర్మాణాలు, కస్తురిబా పాటశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఆర్ట్స్ %డ% క్రాఫ్ట్ గదుల నిర్మాణం, 64మందికి 64లక్షల రూపాయల సీఎం సహాయనిధి, మహిళా సంఘాలకు 65.26 కోట్ల రుణాలు అందించినట్టు చెప్పారు. నియోజకవర్గంలో మేము చేసిన అభివృద్ధి ప్రతి గ్రామంలోనూ కనిపిస్తుందని... గత ఐదేళ్లలో వైసిపి నాయకులు చెప్పుకోవడానికైనా ఏమైనా చేశారా అంటూ నిలదీశారు. రానున్న నాలుగేళ్లలో పరిశ్రమలు తీసుకొచ్చి రూరల్ మండల ప్రజలకు ఉపాధి కల్పిస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.....

## ఏపీ మద్యం కుంభకోణం.. ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన సిట్

-మొదటిపేజీ తరువాయి

రిమాండ్ రిపోర్టులు, ఇతర పత్రాలను దీనికి జతచేశారు. వివిధ బ్యాంకులు, ఆస్పత్రులు, బంగారం షాపులు, రియల్ ఎస్టేట్ కంపెనీల్లో పెట్టుబడుల వివరాలకు సంబంధించిన స్టేట్‌మెంట్‌లను కూడా స్వాధీనం చేసుకుని ఛార్జ్‌షీట్‌లో సిట్ పొందుపరిచింది. వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి పేరు దీనిలో ఉన్నప్పటికీ ఆయన పాత్రను అధికారులు పేర్కొనలేదు. మద్యం ముడుపులు షెల్ కంపెనీల ద్వారా రావడం, బ్లాక్‌ను వైట్‌గా మార్చడం తదితర అంశాలను వెల్లడించింది. 20 రోజుల్లో మరో ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని సిట్ తెలిపింది. దర్యాప్తు కీలక దశలో ఉందని.. త్వరలో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు.

## రోజాపై గాలి భానుప్రకాష్ వ్యాఖ్యలు అత్యంత హేయం

-మొదటిపేజీ తరువాయి

అసభ్యకరమైన పదజాలంతో దూషించారు. ఇది ఏదో యాదృచ్ఛికంగా జరిగింది కాదు. తమను విమర్శించే మహిళల గొంతు నొక్కడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీలో ఒక తంతుగా మారిన అత్యంత హేయమైన సంస్కృతికి ఇది ఒక నిదర్శనం. వ్యక్తిత్వ హననం ద్వారానే చంద్రబాబు తన రాజకీయ జీవితం కొనసాగిస్తున్నారు.. ..నిజం చెప్పాలంటే ఒక మహిళపై అత్యంత హేయంగా ఆరోపణలు చేసి, దుష్ప్రచారం చేసే ఆయన ఉన్నత పదవి పొందారు. అప్పటి నుంచే వ్యక్తిగత దాడులు, స్త్రీలను ద్వేషించే తత్వం తెలుగుదేశం పార్టీకి ఒక బ్రాండ్‌గా మారింది. ధైర్యంగా మాట్లాడే మహిళలను భయపెట్టి వారి నోరు మూయించడానికి నిస్సిగ్గుగా అత్యంత అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడంతో పాటు, విమర్శించడాన్ని ఆ పార్టీ నాయకులు ఒక ఆనవాయితీగా పెట్టుకున్నారు. ఆ కోవలోనే గత ఏడాది కాలంగా అనేక మంది మహిళా నాయకురాళ్లను వారు దారుణంగా వేధించారు.. అవమానించారు" అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. తనపై ఒక ఎమ్మెల్యే చేసిన అత్యంత హేయమైన వ్యాఖ్యలపై ఫిర్యాదు చేయడానికి ఆర్కే రోజా వెళ్లగా, వాస్తవాలు స్పష్టంగా కళ్లెదుటే కనిపిస్తున్నా పోలీసులు తిరిగి ఆమెపైనే సందేహాలు వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఎంత దారుణంగా మారింది? టీడీపీ గుండాలను రక్షించేందుకు వారు ఏ స్థాయిలో తమ బాధ్యత, కర్తవ్యాన్ని మర్చి వ్యవహరిస్తున్నారన్నది చూపుతున్నాయి. నిజానికి ఒక్క రోజా విషయంలోనే కాదు.. మాజీ మంత్రి విడదల రజని, కృష్ణా జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికతో పాటు, మా పార్టీకి చెందిన పలువురు నాయకుల కుటుంబ సభ్యుల విషయంలో కూడా చాలా అవమానకర ఘటనలు చోటు చేసుకున్నాయి. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఏ మాత్రం రక్షణ లేకుండా పోయింది. వారికి కనీస గౌరవ, మర్యాదలు దక్కడం లేదు. వారికి ఏ విధంగానూ న్యాయం జరగడం లేదు. ఇకనైనా మాజీ మంత్రి ఆర్కే రోజాను దారుణంగా అవమానించిన ఎమ్మెల్యే భానుప్రకాష్‌ను తక్షణమే అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## రానున్న 2 రోజులు పిడుగులతో కూడిన భారీ వర్షాలు..

నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉండటంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న రోజులూ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది.

## 2027 నాటికి మూడో అతి పెద్ద ఆర్థికశక్తిగా భారత్

**ఇంటర్నెట్ డెస్క్:** ఎన్డీఏ పాలనలో భారత్ ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ.. వేగంగా ముందుకు వెళ్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. 2027 నాటికి దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రపుర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగిస్తూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. 2014లో భాజపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దేశంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. పదేళ్లలో దేశాభివృద్ధిలో 60శాతం పెరుగుదల చోటుచేసుకుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 45వేల కిలో మీటర్ల రైల్వే లైన్లు, రోడ్లు నిర్మించామని అమిత్ షా అన్నారు. ప్రధానిగా ఉన్న సమయంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ దేశాన్ని 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చితే.. మోదీ దానిని నాలుగో స్థానానికి తీసుకువచ్చారన్నారు. త్వరలో భారత్‌ను ప్రపంచంలోనే మూడో ఆర్థిక శక్తిగా మార్చేందుకు తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెడతానని ప్రధాని మోదీ ప్రతిజ్ఞ చేశారని.. దానికోసం తామందరం పని చేస్తున్నామని అన్నారు. దేవభూమిగా పేరుగాంచిన ఉత్తరాఖండ్‌కు రానున్న రోజుల్లో ప్రపంచం నలుమూలల నుంచి అనేక మంది పర్యాటకులు వచ్చేలా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. దేశ ఆర్థిక వృద్ధిని తెలియజేసే ఐఎంఎఫ్ అంచనాలను ఉటంకిస్తూ..అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే ప్రపంచ ఆర్థిక ర్యాంకింగ్స్‌లో మనకంటే ముందు ఉన్నాయని అమిత్ షా అన్నారు. ఇదే విధంగా మనం ముందుకు సాగితే మరో మూడేళ్లలో జర్మనీని దాటుకొని.. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని పేర్కొన్నారు. ఇందుకోసం మూలధన వ్యయాల పెంపు, సులభతర వ్యాపార నిర్వహణ, దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచంలోని వివిధ కంపెనీలను ఆహ్వానించడం మొదలైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## వచ్చే వారం యూకే పర్యటనకు మోదీ

**న్యూఢిల్లీ:** రెండు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వచ్చే వారం యూకే వెళ్లనున్నారు. జూలై 23 నుంచి 26 వరకు యునైటెడ్ కింగ్డమ్‌తోపాటు, మాల్దీవుల్లో మోదీ పర్యటిస్తారు. ఇందులో భాగంగా జూలై 23–24 తేదీల్లో యూకే వెళ్తారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయనున్నారు. అదేవిధంగా రక్షణ, భద్రతా రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను విస్తరించుకునేందుకు యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌తో చర్చలు జరుపనున్నారు. మూడేండ్ల చర్చల ఫలితంగా గత మే నెలలో భారత్–యూకేల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీనిద్వారా యూకేలో భారతీయ వస్తుసేవలకు మార్కెట్ పెరగనుంది. అలాగే ఇండియాలో బ్రిటిష్ కంపెనీల ఉత్పత్తులు, సేవల లభ్యత అధికం కానుంది. ఎఫ్‌టీఏ వల్ల రెండు దేశాల్లో ఉద్యోగాలు, అభివృద్ధి రేటు, ఎగుమతులు పెరుగుతాయి. ఈ ఒప్పందంతో భారత్ నుంచి యూకేకు ఎగుమతి అయ్యే వివిధ రకాల సరకుల్లో 99శాతం వాటిపై సుంకాలు (టారిఫ్‌లు) రద్దవుతాయి. ఇక యూకే నుంచి భారత్ దిగుమతి చేసుకునే విస్కీ, కార్ల వంటి 90 శాతం ఉత్పత్తులపై సుంకాలు తగ్గనున్నాయి. యూకే పర్యటన అనంతరం ప్రధాని మోదీ మాల్దీవులకు చేరుకోనున్నా రు. జూలై 25–26 తేదీల్లో ఆ దేశంలో పర్యటించనున్నారు. 60వ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవుతారు. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు భారత్ పట్ల అనుసరించిన వ్యతిరేక వైఖరి కారణంగా గతేడాది ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. చైనా అనుకూలుడిగా పేరున్న ముయిజ్జు అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత టర్కీ, చైనాల్లో పర్యటించారు. ఆ తర్వాత భారత్ బలగాలు మాల్దీవులను విడిచివెళ్లిపోవాలని షరతు విధించిన విషయం తెలిసిందే. ఈ ప్రతిష్ఠంభన తర్వాత ప్రధాని మోదీ మాల్దీవుల్లో పర్యటించడం ఇదే మొదటిసారి.

## ఏకపక్ష ఆంక్షలను ఎప్పటికీ పాటించబోం

**ఇంటర్నెట్ డెస్క్:** రష్యా ఇంధన దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు చెందిన భారత చమురు రిఫైనరీపై ఐరోపా సమాఖ్య (ఈయూ) ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. అయితే ఈయూ చర్యలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. ద్వంద్వ ప్రమాణాలు పాటించడం మంచిది కాదని.. ముఖ్యంగా ఇంధన వాణిజ్య విషయంలో అలా చేయడం తగదని వ్యాఖ్యానించింది. ఏకపక్షంగా విధించే ఆంక్షలను భారత్ ఎప్పటికీ పాటించదని పేర్కొంది. దేశంలోని పౌరుల ప్రాథమిక అవసరాలను తీర్చడానికి వారికి ఇంధన భద్రతను అందించడం కేంద్ర ప్రభుత్వం ముఖ్య బాధ్యతగా అభివర్ణించింది. ఐరోపా సమాఖ్య తగ్గించిన ధరల పరిమితి ప్రస్తుతం బ్యారెల్‌కు 60 డాలర్లుగా నిర్ణయించింది. అంటే రష్యా తన ముడిచమురును భారత్ వంటి దేశాలకు తక్కువ ధరలకే విక్రయించాల్సి వస్తుంది.

# గుండె సమస్యలకు నూతన పరిష్కారం కనుగొన్న కె.ఎల్.యు పరిశోధనా విద్యార్థిని శ్రేయలి



**అంకుశం న్యూస్ గుంటూరు, జూలై 19:** కె.ఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని ఫార్మసీ కళాశాలలో పరిశోధన విద్యార్థిని శ్రేయ కొసనం గుండె సంబంధిత సమస్యలకు మొక్కల ఆధారిత చికిత్సలతో నూతన పరిష్కారాలను కనుగొన్నట్లు కెఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రాజేశ్వరి పసుపుల మార్గదర్శకత్వంలో గుండె సంబంధిత వ్యాధులపై పరిశోధన చేసిన శ్రేయ కొసనం గుండెకు ఏర్పడే పలు రకాల సమస్యలకు సాంప్రదాయ మొక్కల నుండి పలు రకాల ఔషధాలు తయారు చేయవచ్చుననే పరిశోధనా పత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు. అందుకు గాను శ్రేయ కొసనం కెఎల్ ఫార్మసీ కళాశాల నుండి పిహెచ్‌డి డిగ్రీని అందుకున్నట్లు తెలిపారు. ఆమె చేసిన పరిశోధనను మెడికల్ పరిభాషలో 'ఇన్వెస్టిగేషన్స్ ఆన్ మిథైల్ గ్లైకోసైడ్ అండ్ సిన్నమోయిల్ డెరివేటివ్ ఫ్రమ్ అగనోస్మా డైకోటోమా ఎగైనెస్ట్ మయోకార్డియల్ ఇస్కీమియా – రిపెర్ఫ్యూజన్ ఇంజురీ, ఇంటిగ్రేటింగ్ కంప్యూటేషనల్ టెక్నిక్స్ విత్ సెల్ లైన్ వాలిడేషన్ యూజింగ్ హెచ్9సి2 కార్డియో మయోసైట్స్' అని పేర్కొంటారన్నారు. తన థీసిస్‌కు గాను కె.ఎల్.యు ఫార్మసీ కళాశాల వారు శ్రేయ కొసనంకు పిహెచ్‌డి ప్రదానం చేసినట్లు తెలిపారు. సాంప్రదాయ ఔషధ మొక్కల నుండి నెట్‌వర్క్ ఫార్మకాలజీ ద్వారా బహుళ-లక్ష్య చికిత్సా వ్యూహాలను అభివృద్ధి చేయడంపై ఆమె పరిశోధన దృష్టి సారించినట్లు తెలిపారు. హెచ్9సి2 సెల్ నమూనాలలో ప్రయోగాత్మక ధ్రువీకరణతో గణన అంచనాను కలపడం ద్వారా, ఆమె పని అనువాద, బహుళ విభాగ విధానాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సమగ్ర అధ్యయనం సాంప్రదాయ వైద్యం, ఆధునిక ఔషధ శాస్త్రాన్ని వారధిగా చేసుకుని, సంక్లిష్ట గుండె పరిస్థితులను లక్ష్యంగా చేసుకుని మొక్కల ఆధారిత చికిత్సలకు నూతన దిశలను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆమెను కెఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి, డైరెక్టర్ డాక్టర్ బుచ్చి నాయుడు, ఆర్ ప్యాక్ చైర్మన్ డాక్టర్ నరేంద్ర అభినందించారు. గుంటూరుకు చెందిన మాజీ శాసనసభ్యులు, ప్రభుత్వ మాజీ విప్ లింగంశెట్టి ఈశ్వరరావు మనమరాలు చి.శ్రేయ... పారిశ్రామికవేత్త కొసనం రామారావు - శ్రీమతి భారతి దంపతుల కుమార్తె కావడం విశేషం.

## గ్రేటర్ రాయలసీమ జిల్లాలోని పరిశ్రమలలో స్థానికులకు 50% శాతం ఉద్యోగాలు ఇవ్వాలి

### రిజర్వేషన్లు అమలు చేయండి

### ముఖ్యమంత్రి కి, డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి.




**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 19:** గ్రేటర్ రాయలసీమ ఉమ్మడి జిల్లాలో ప్రయివేట్, కార్పొరేట్ సంస్థలు నెలకొల్పిన పరిశ్రమలలో స్థానిక చదువు కొన్న అర్హత కలిగిన నిరుద్యోగ యువత కు ఉద్యోగాలు ఇవ్వాలని, వాటి లో రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతం లో భూములు కోల్పోయిన రైతు లు, పేద మధ్య తరగతి కుటుంబాలకు, %దీజ, ూజ, ూ% లకు ఇచ్చిన పట్టా భూములను కూడా కోల్పోయిన పరిస్థితి ఉంది. ఇలాంటి పరిస్థితి లో ఆ కుటుంబాలలో చదువుకున్న యువత కు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక ఆ కుటుంబంకు ఉపాధి లేక పనులు లేక వలసలు పోతున్నారు. ఇక ఈ ప్రాంతం లో ఇంజనీరింగ్ చదివి న పిల్లలు డిగ్రీ, PG చదివిన పిల్లలు, ఉన్నత విద్య చదివి వారికి ఎలాంటి ఉద్యోగ అవకాశం లేక ఇతర ప్రాంతాలకు పోయి చాలి చాలని వేతనాలతో కుటుంబాలను పోషించ లేక చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ని చూస్తా ఉన్నాం. ఇంకా కొద్ది మంది ఎలాంటి అవకాశాలు లేక బలవంతపు ఆత్మ హత్యలు కూడా చేసుకొనే పరిస్థితి మనం ప్రతి రోజు చూస్తా ఉన్నాం. అని పోతుల నాగరాజు అన్నారు ఇలాంటి పరిస్థితి లో ప్రభుత్వం బాధ్యత గా ఆలోచన చేసి రాయలసీమ ప్రాంతం లో ఉన్న కరువు పరిస్థితుల ను, ఇక్కడ రైతు కుటుంబాలు పడుతున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యం తో చర్చించి ప్రతి పరిశ్రమలోను స్థానికులకు 50% శాతం ఉద్యోగాలను కేటాయించే విధంగా అనుమతులు ఇచ్చే ముందు గానే ఒప్పందం చేసుకోవాలని, ఇప్పటికే ఏర్పాటు అయినా పరిశ్రమలలో ఉద్యోగాలు స్థానిక యువత కు ఇచ్చే విదంగా ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొని రావాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేస్తున్నాము. అని పోతుల నాగరాజు అన్నారు

## ప్లాస్టిక్ మహమ్మారిని ప్రజలంతా స్వచ్ఛందంగా బహిష్కరించాలి- ఎమ్మెల్యే వేగుళ్ళ




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 19:** ప్లాస్టిక్ మహమ్మారిని ప్రజలంతా స్వచ్ఛందంగా తరిమికొడితేనే భవిష్యత్ తరాల మనుగడ సాధ్యమవుతుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట మున్సిపల్ చైర్మన్ పతివాడ రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చైర్మన్ రాణి మాట్లాడుతూ డ్రైన్ లలో చెత్తా చెదరాలు వేయకుండా పారిశుధ్య కార్మికులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కమీషనర్ టీవీ రంగారావు ఆధ్వర్యంలో మెప్మా ఆర్పీ లు, సచివాలయ ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొని మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు. పట్టణ పరిశుభ్రతను కాపాడుకుంటామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కోన సత్యనారాయణ, మున్సిపల్ డీఈ శ్రీనివాస్, సీఎంఎం పెండ్యాల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు పొందిన జూజారు నాగరాజు కు సత్కారం!



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 19:** ధర్మవరం చేనేత డిజైన్ కళా కారుడు జూజారు నాగరాజు కు జాతీయ అవార్డు వచ్చిన సందర్భంగా 15 వార్డు కు చెందిన ఆయనకు స్థానిక చేనేత నాయకులు పల్లెం కృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ధర్మవరం చేనేత పరిశ్రమ కు గొప్ప పేరు సంపాదించిన వారికి ఆయన తన అభినందనలు తెలియజేసారు.

## రాష్ట్ర సమగ్రాభివృద్దే ప్రభుత్వ ధ్యేయం.

### సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత . పల్లె సింధూర రెడ్డి





**అంకుశం న్యూస్ పుట్టపర్తి జూలై 19 :**పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి గారు తో కలిసి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం భాగంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు .ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత గారు మీడియా తో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంని తెలిపారు. ముఖ్యంగా తల్లికి వందనం, పింఛన్లపై ప్రజలు సంతోషంగా ఉన్నారు. మా పెద్ద కొడుకులా చంద్రబాబు ఆదుకుంటున్నారని వృద్ధులంటున్నారన్నారు. ఏ రాష్ట్రంలో ఇవ్వని విదంగా వృద్దులకు 4,000 వేల పెన్షన్ అందచేస్తున్నామని వికలాంగులకు 3000 పెన్షన్ ని 6000 అందిస్తున్నామన్నారు. ఒకటో తేదీ ఆదివారం వస్తే ముందు రోజే అందజేస్తున్నామన్నారు.. దీపం 2 పథకం కింద సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లు అందచేస్తున్నమని, తల్లికి వందనం కింద సుమారు పదివేల కోట్ల రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రులు ఖాతాలో జమ చేశామన్నారు. ఉచిత ఇసుక అందజేశామని అదే విధంగా అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి నిరుపేదల పొట్ట నింపుతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు లక్షకు పైగా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందిస్తున్న మన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గోకులం షెడ్లు నిర్మాణం పూర్తి చేశామని అదేవిధంగా ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న బీటీ రోడ్లు సిసి రోడ్లు కూడా పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## హైకోర్టు న్యాయమూర్తి మరియు అనంతపురం జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జ్ జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్ గారికి ఘన స్వాగతం





**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 19:** అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి మరియు అనంతపురం జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జ్ (పరిపాలన న్యాయమూర్తి) జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్ ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, , శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందించి ఘన స్వాగతం పలికారు.

## రామగిరి ఇప్పుడు ప్రశాంతంగా ఉంది..దాన్ని చెడగొట్ట వద్దు

- మీ నాయకుడి మాటలు విని కేసుల్లోకి ఇరుక్కోవద్దు
- ఎమ్మెల్యే పరిటాల సునీతపై నిందలు వేయడమే మీ పనా..?



**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 19:** రామగిరి మండలంలో గత ఐదేళ్ల పాటు కక్షలు కార్పన్యాలు రేపారని.. ఇప్పుడు కాస్త ప్రశాంతంగా ఉందని మండల టీడీపీ నాయకులు అన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చెప్పినట్టు విని వైసీపీ నాయకులు కేసుల్లో ఇరుక్కోవద్దని వారికి సూచించారు. మండల టీడీపీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్లలో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై ఎన్నో అక్రమ కేసులు పెట్టారన్నారు. కనీసం సోషల్ మీడియాలో చిన్న పోస్టు పెట్టినా.. కేసులు పెట్టించి అరెస్టులు చేయించారన్నారు. టీడీపీ సానుభూతిపరులకు పథకాలు కూడా దక్కకుండా చేశారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక దాడులు జరుగుతున్నాయంటూ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలో మారణాయుధాలు వాహనంలో ఉంచుకొని గొడవలు చేసింది మీరు కాదా అంటూ నిలదీశారు. జగన్ రెడ్డి వచ్చినప్పుడు మీరు ఎలా ప్రవర్తించారో అందరూ చూశారన్నారు. మీకు ధైర్యం లేక ఎంపీపీ ఎన్నికకు రాలేదన్నారు. మేము దాడులు చేయాలనుకుంటే.. పరిస్థితి వేరేలా ఉంటుందన్నారు. మా ఎమ్మెల్యే పరిటాల సునీత.. గ్రామాల్లో ప్రశాంతంగా ఉండాలని మొదటి నుంచి సూచిస్తున్నారన్నారు. మేము ఎప్పుడైనా ఆవేశానికి లోనైనా ఆమె మందలిస్తుంటారన్నారు. అక్రమ కేసులు పెట్టించి.. దాడులు చేయాలనుకుంటే గ్రామాల్లో మీరు ఇంత ప్రశాంతంగా ఉండలేరని టీడీపీ నాయకులు అన్నారు...

## ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్
- అమూల్యమైన సేవలను అందించిన స్వచ్ఛతా కార్మికులను సన్మానించిన జిల్లా కలెక్టర్





**అంకుశం న్యూస్ పుట్టపర్తి, జూలై 19:** : శ్రీ సత్యసాయి జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. శనివారం ధర్మవరంలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన" పై నిర్వహించిన భారీ ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్మాట్లాడుతూ.. మానవాళి మనుగడకు ప్లాస్టిక్ ను నిర్మూలించడం ఎంతో ముఖ్యం అన్నారు. ప్రధానంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడడం ఆపి జూట్ బ్యాగులను వినియోగించాలన్నారు. ప్రతి ఒక్కరూ షాపింగ్ కు వెళ్ళినప్పుడు ప్లాస్టిక్ కవర్ల బదులు జూట్ బ్యాగ్ లను వాడాలన్నారు. తోపుడు బండ్ల వ్యాపారులు మొదలు పెద్ద పెద్ద షాపులు, సూపర్ మార్కెట్లు.. మొదలైన వ్యాపారులు ప్లాస్టిక్ కు బదులు జూట్ బ్యాగులు, క్లోత్ బ్యాగులను వినియోగదారులకు ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన – జూట్ బ్యాగులు, స్టీల్ వాటర్ బాటిల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రజల భాగస్వామ్యం అవసరం అన్నారు. అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ప్లాస్టిక్ నిర్మూలన – జూట్ బ్యాగుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంతకు ముందు స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలనపై నిర్వహించిన భారీ ర్యాలీను ప్రారంభించి " స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన ప్రత్యామ్నాయాల వినియోగం" పై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తానని విద్యార్థులు, ప్రజలతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛతా కార్మికులను సన్మానించిన జిల్లా కలెక్టర్ "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతకై అమూల్యమైన సేవలను అందిస్తున్న స్వచ్ఛతా కార్మికులు పుల్లన్న, కాటమయ్య ..లను జిల్లా కలెక్టర్ సన్మానించారు.

**మున్సిపల్ పార్కును సందర్శించిన జిల్లా కలెక్టర్:**

ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో అభివృద్ధి కూటమి ప్రభుత్వం ధ్యేయం

చేనేత నాయకులు పల్లెం కృష్ణ




**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 19:** 15వ వార్డు లో జరిగిన పి4 , గ్రామ సభలో పాల్గొన్న చేనేత టిడిపి నాయకులు పల్లెం కృష్ణ గారు మరియు ఆ వార్డుకు చెందిన నూతన గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి ఆ వార్డులో ఉన్న సమస్యలన్నీ చర్చించారు , ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటుంది ఏ సమస్య వచ్చినా మీరు మా వద్దకి వచ్చి తెలపమని కోరారు, అవార్డు ప్రజలందరూ ఎంతో సంతోషపడ్డారు, అలాగే మన కూటమి ప్రభుత్వాన్ని పొగుడారు,

# స్వచ్ఛ అనంతపురంను తీర్చిదిద్దాలి

**– : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**– : నార్పల మండలంలోని బొందలవాడ గ్రామంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, తదితరులు..**






**అంకుశం న్యూస్ అనంతపురం, జులై 19 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయాలని, స్వచ్ఛ గ్రామం, అనంతపురం, ఆంధ్రప్రదేశ్, దేశాన్ని తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పిలుపునిచ్చారు. ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నార్పల మండలంలోని బొందలవాడ గ్రామ పంచాయతీలో “అంతం – ప్లాస్టిక్ కాలుష్యం” అనవసరమైన ప్లాస్టిక్‌లు మరియు సంబంధిత కాలుష్యాన్ని నివారించాలనే థీమ్ తో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్రలో జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రతినెల 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర అనే నినాదంతో నిర్వహించే ఈ కార్యక్రమం ఈరోజు గ్రామంలో ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదాన్ని అనంతపురం మున్సిపాలిటీలో ఇప్పటికే అమలు చేయడం జరిగిందని, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో కూడా దానిని అమలు చేస్తున్నామన్నారు. రోజు ఇంటి దగ్గర నుంచి చెత్త సేకరణతో పాటు దానిని ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ కు తీసుకువచ్చి దాని ప్రాసెసింగ్ పై దృష్టి పెడుతున్నామన్నారు.

గ్రామంలో నిలబడే నీటి వద్ద కమ్యూనిటీ సోక్ పిట్లను ఏర్పాటు చేయాలని, దాని ద్వారా నీరు ఇంకి బోర్లు రిచార్జ్ అవుతాయన్నారు. ఇంటిపైన రూఫ్ టాఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లు ఏర్పాటు చేసి నీరు ఇంకెలా చూడాలన్నారు. నీటిని మీరు కాపాడాలని, అనంతరం నీరు వాడాలని సూచించారు. గ్రామంలో బీటీ రోడ్లను, ఓపెన్ జిమ్, డ్రైన్స్ ను మంజూరు చేస్తామన్నారు కంపోస్ట్ పిట్ కు జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. తదనంతరం ఉపాధి హామీ కింద లబ్ధిదారురాలు లక్ష్మీదేవి ఇంటి వద్ద వ్యక్తిగత ఇంకుడు గుంతకు భూమి పూజ చేసి, దీనివల్ల ఏం ఉపయోగాలు ఉంటాయనేది లబ్ధిదారులను అడిగి తెలుసుకుని, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దాలని స్వచ్ఛంద ప్రతిజ్ఞను జిల్లా కలెక్టర్, అందరిచేత ఏపీఓ చేయించారు. తదనంతరం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తనిఖీ చేశారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లను తనిఖీ చేసి, పాఠశాల ఆవరణంలో రూఫ్ ఆఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ఏర్పాటుకోసం జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు.

– ఈ సందర్భంగా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో క్లాప్ మిత్రలను జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, సర్పంచ్ లు సన్మానించారు. ఇంటింటికి చెత్త బుట్టలను, క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలకు సంబంధించి కోటిన్నర రూపాయల మెగా చెక్ ను జిల్లా కలెక్టర్ మహిళలకు అందజేశారు. చివరగా సర్పంచ్, ఉప సర్పంచ్ లు జిల్లా కలెక్టర్ కు చిరు జ్ఞాపికను అందజేశారు.

– ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివశంకర్, పిడి సలీం భాష, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ రామ సుబ్బారెడ్డి, సర్పంచ్ ఆలం శిరీష, ఉప సర్పంచ్ ఆలం వెంకట నరసానాయుడు, తహసీల్దార్ అరుణకుమారి, ఎంపీడీవో మమతాదేవి, ఏపీవో ఎర్రమ్మ, పంచాయతీ సెక్రెటరీ, వార్డు మెంబర్ లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత బ్యాగుల తయారీలో వరల్డ్ రికార్డ్ సాధిస్తాం

**స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**: ప్లాస్టిక్ రహిత బ్యాగ్ ల కేంద్రం ప్రారంభం.. ప్రజలకు అవగాహన**






**అంకుశం న్యూస్ అనంతపురం, జులై 19 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో– ప్లాస్టిక్ రహిత బ్యాగులు తయారీలో త్వరలో వరల్డ్ సాధిస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. శనివారం నగరంలోని పాతవూరులో స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మున్సిపల్, మెప్మా సిబ్బందితోపాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున నగరంలో ర్యాలీ నిర్వహించారు. సే నో టు ప్లాస్టిక్ బ్యాగ్ అనే నినాదంతో ఓల్డ్ టౌన్ లోని గాంధీ విగ్రహం వరకు ఈ ప్రదర్శన సాగింది. అక్కడ ప్లాస్టిక్ రహిత నగరం కోసం తాము పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నగరపాలక సంస్థ వద్ద మెప్మాతో పాటు డిస్కవరీ అనంతపురం అనిల్ ఆధ్వర్యంలో తయారు చేసిన ప్లాస్టిక్ రహిత బ్యాగుల కేంద్రాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. ఇక్కడ ప్లాస్టిక్ కవర్లు, స్పూన్లు, ఇతర కప్పుల స్థానంలో ఏ వస్తువులు వినియోగించవచ్చో అన్నదానిపై అవగాహన కూడా కల్పించారు. ప్లాస్టిక్ రహిత బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే 95% ప్లాస్టిక్ కవర్లను నిషేధించామని, ఇంకా దీనికోసం బలంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చడమే తమ లక్ష్యం అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో మహిళలు పాత చీరాలతో బ్యాగులు తయారు చేస్తున్నారన్నారు. వీటిని ఒక్కసారి మాత్రమే వాడకుండా వాష్ చేసుకుని మళ్లీ మళ్లీ వాడుకోవచ్చని అన్నారు. త్వరలోనే ఈ ప్లాస్టిక్ రహిత బ్యాగుల తయారీని పెద్ద ఎత్తున చేపడుతున్నామని ఇది ఒక వరల్డ్ రికార్డుగా నిలుస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని ఇంకా ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కేసులు నమోదు చేసేందుకు కూడా వెనకాడమని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, అడిషనల్ కమీషనర్ పావని, మెప్మా పిడి విశ్వజ్యోతి, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, మాజీ కార్పొరేటర్లు బల్లా పల్లవి, రంగాచారి, పావురాల శేఖర్, మెప్మా సిబ్బంది, నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జి గారిని మర్యాద పూర్వకంగా కలిసిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఎస్పీలు పి జగదీష్ రత్న



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూలై 19 :**అనంతపురం జిల్లాకు విచ్చేసిన గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి జి.రామకృష్ణ ప్రసాద్ గారిని ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి అనంతపురం జిల్లా ఎస్పీలు పి.జగదీష్ , శ్రీమతి వి.రత్న మర్యాద పూర్వకంగా కలిశారు.

## నగర అభివృద్ధికి మంజూరై రద్దైన 211 పనులకు బాధ్యులు ఎవరు

**– ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రశ్నించిన మేయర్ మహమ్మద్ వసీం**





**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 19:** అనంతపురం జిల్లా అనంతపురం కార్పొరేషన్ పరిధిలోనగర అభివృద్ధికి కాదు అవినీతి,అక్రమాలకు మేము వ్యతిరేకమని నగర మేయర్ మహమ్మద్ వసీం స్పష్టం చేశారు. తన క్యాంపుకార్యాలయంలో శనివారం నగర మేయర్ మహమ్మద్ వసీం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ యేడాది పాలనలో చెప్పుకోవడానికి చేసింది ఏమి లేక పదే పదే అసత్య ప్రచారాలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు.టీడీపీ నిర్వహిస్తున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ప్రజలు ప్రశ్నిస్తారన్న భయంతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగర అభివృద్ధికి మేయర్ అడ్డుపడుతున్నారంటూ కొత్త రాగం అందుకున్నారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ పాలకవర్గం నగర అభివృద్ధికి కోసం రూ.59 కోట్లతో 450 పనులకు ఆమోదం తెలిపిందని,మీరు నగరంలో భూమి పూజలు చేస్తున్న పనులు కూడా మేము ఆమోదం తెలిపినవేనని గుర్తించాలన్నారు.నగర పాలక సంస్థలో 50 మంది సభ్యులు ఉంటారని మీరు ఎక్స్ అఫిషియో సభ్యులు మాత్రమేనన్నారు.అదే విధంగా రూ.19.06 కోట్లతో 211 పనులకు టెండర్లు పిలిచి అగ్రిమెంట్ కూడా అయిన పనులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేశారని వీటికి బాధ్యులు ఎవరని ఎమ్మెల్యే ను ప్రశ్నించారు. నగర ప్రజలు పన్నుల రూపంలో చెల్లిస్తున్న ప్రతి రూపాయి వృధా కాకుండా బాధ్యతాయుతంగా ఖర్చు చేయాలన్నదే మా పాలకవర్గం లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు.నగర అభివృద్ధితోపాటు డివిజన్ ల పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ ముందుంటామని మీ పార్టీలో చేరిన 3 కార్పొరేటర్లను అడిగినా చెపుతారన్నారు.నేటి స్టాండింగ్ కమిటీ సమావేశంలో సైతం నగర అభిరుద్ధికి సంభందించి రూ.9.29 కోట్లతో చేపట్టనున్న 39 పనులతోపాటు నగరంలో లో వోల్టేజ్ సమస్య పరిష్కారం కోసం 3 చోట్ల నగర పాలక సంస్థ స్థలాలను విద్యుత్ శాఖకు కేటాయించేందుకు సమావేశంలో ఆమోదించామన్నారుఇప్పటికైనా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసత్య ప్రచారాలు మాని అభిరుద్ధిపై దృష్టి సారించాలని ఆయన సూచించారు..సమావేశంలో కార్పొరేటర్లు రహంతుల్లా, ,శ్రీనివాసులు,కమల్ భూషణ్,వైసీపీ నాయకులు కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీలో పనిచేస్తున్న నలుగురు అన్యమత ఉద్యోగులు సస్పెండ్

**అంకుశం న్యూస్ తిరుపతి జూలై 19:** టీటీడీలో పనిచేస్తున్న బి.ఎలిజర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ( క్వాలిటీ కంట్రోల్), శ్రీమతి ఎస్. రోసి, స్టాఫ్ నర్స్, బర్డ్ ఆసుపత్రి, శ్రీమతి ఎం.ప్రేమావతి, గ్రేడ్ -1 ఫార్మసిస్ట్ , బర్డ్ ఆసుపత్రి, అదేవిధంగా డా.జి.అసుంత. ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీ లలో విధులు నిర్వహిస్తున్న ఈ నలుగురు ఉద్యోగులను టిటిడి సస్పెండ్ చేసింది. సదరు నలుగురు ఉద్యోగులు క్రిస్టియన్ మతాన్ని అనుసరిస్తున్నారని అందుకు సంబంధించిన ఆధారాలు ,వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వారిని సస్పెండ్ చేయడం జరిగింది. సదరు ఆరోపణల నేపథ్యంలో టీటీడీ ఉద్యోగులు పనిచేస్తూ సంస్థ ప్రవర్తనా నియమావళిని పాటించలేదని భావించడమేకాక, హిందూ ధార్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తూ భాద్యతా రహితంగా వ్యవహరించడం జరిగింది .ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికను, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో సదరు నలుగురు ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేయడం జరిగింది.

## చట్ట వ్యతిరేక కలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

- **జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు జిల్లా ఎస్పీ పి.జగదీష్**
- **ఇళ్లు, దుకాణాలు, పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు**
- **సరైన దృవపత్రాలు లేని 52 వాహనాలు 59 మద్యం బాటిళ్లు,10 నాటు సారా సీజ్**




**అంకుశం క్రైమ్ ప్రతినిధి అనంతపురం జూలై 19:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోచట్ట వ్యతిరేక కార్యకలాపాలు మరియు నేరాల అడ్డుకట్ట కోసం ముందస్తు చర్యలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తెలిపారు . జిల్లాలోని పలు సమస్యాత్మక గ్రామాలు/కాలనీలలో ఆయా పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు ఈరోజు తెల్లవారుజామున నుండీ నిర్వహించి విస్తృత తనిఖీలు చేపట్టారు అని జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. ఫుట్ పెట్రోలింగ్, గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి గంజాయి– అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, క్రైం అగనెస్ట్ ఉమెన్ , శక్తి యాప్ , డయల్ -100, సిసి కెమేరాల ప్రాముఖ్యత, తదితర అంశాలపై అవగాహన చేశారు. అంతేకాకుండా... రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు మరియు పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా ఎస్పీ జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు గ్రామాలలో బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయా గ్రామాలలో ప్రజలకు సూచించారు. గంజాయి, కర్నాటక మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితుల/ పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో... పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలు, దుకాణాలు, బడ్డీ కొట్లలో క్షుణ్ణంగా తనిఖీలు చేశారని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు . అక్రమ మద్యం జోలికెళితే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. పాత కేసుల్లో నిందితులతో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. బెల్టు





దుకాణాలు నిర్వహించి మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు ఆయా గ్రామాలలో తెలియజేశారుసమస్యాత్మక గ్రామాలు/కాలనీలలో సీజ్ చేసిన వివరాలు :బుక్కరాయసముద్రం పోలీసులు చెన్నంపల్లిలో 10 లిక్కర్ బాటిళ్లు, సరైన ధ్రువ పత్రాలు లేని 16 ద్విచక్ర వాహనాలుయల్లనూరు పోలీసులు బొప్పేపల్లిలో సరైన ధ్రువ పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలుగుంతకల్లు ఒన్ టౌన్ పోలీసులు షికారీ కాలనీలో సరైన ధ్రువ పత్రాలు లేని 06 ద్విచక్ర వాహనాలు విడపనకల్లు పోలీసులు మల్లాపురంలో 09 లిక్కర్ బాటిళ్లు ఉరవకొండ పోలీసులు మోపిడిలో మల్లాపురంలో 15 లిక్కర్ బాటిళ్లు వజ్రకరూరు మండలం వెంకటాంపల్లి పెద్ద తాండాలో 10 లీటర్లు నాటుసారా బ్రహ్మసముద్రం పోలీసులు ఆ మండల కేంద్రంలో 25 లిక్కర్ బాటిళ్లు